

కిషన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టు సంఘాల నేతలు

జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ అమలు చేయాలి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి జర్నలిస్టు సంఘాల వినతి

నల్లకుంట/ఎర్రగడ్డ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మీడియా రంగంలో పని చేసి, ఉద్యోగ విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్లోయి ప్రభాకర్ తదితరులు శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన కిషన్‌రెడ్డి కేంద్ర సమాచార, ప్రసారాలశాఖ మంత్రితో చర్చించి పెన్షన్‌స్కీమ్ అమలుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో బొగ్గు గనులదే ప్రధాన భూమిక



బర్కత్‌పుర: దేశ ఆర్థిక వ్యవస్థలో బొగ్గు గనులు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. సింగరేణి తెలంగాణకు తలమానికంగా నిలిచిందన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాళ్లబండ్ల నర్సింహాచారి దేశంలోని బొగ్గు గనులపై రూపొందించిన ఫొటోఫ్రేమ్‌ను కిషన్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. అనంతరం నర్సింహాచారిని సత్కరించారు.



రాజగోపాల్‌కు పురస్కారం బహూకరిస్తున్న అతిథులు

పలు ప్రక్రియల్లో ప్రయోగాల దిట్ట పాలగుమ్మి

చిక్కడపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పద్య, గద్య కవితాప్రక్రియలపై స్వరకర్తగా పలు ప్రకియల్లో ప్రయోగాలుచేసిన దిట్ట పాలగుమ్మి రాజగోపాల్ అని ప్రముఖులు పేర్కొన్నారు. త్యాగరాయ గానసభలో శనివారం రాత్రి లక్ష్మీగణపతి సంస్థ ఆధ్వర్యంలో పాలగుమ్మి రాజగోపాల్‌కు ప్రఖ్యాత కవి దాశరథి శతజయంతి పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రముఖ గాయకుడు త్రినాథరావు, బీజేపీ నేత వంశీకృష్ణ పురస్కారాన్ని బహూకరించారు. రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్, గాయనీగాయకులు హనుమంతరావు, శశికుమార్, అధ్యక్షత వహించిన అణుశాస్త్రవేత్త విశ్వనాథ్‌మద్దిపట్ల, సంస్థ అధ్యక్షులు పద్మావతి, దుర్గాప్రసాద్, భాస్కర మూర్తి, శారద, శశిరేఖ, ఇందిర, పద్మజ, రమణాచారి పాల్గొన్నారు.

టీజీఎఫ్‌సీ ఏర్పాటు చేసి చిన్న సినిమాలను ప్రోత్సహించాలి : వక్తలు

కవాడిగూడ: తెలంగాణ ఫిలించాంబర్(టీజీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేసి చిన్న సినిమాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, తెలంగాణ సినీప్రేక్షకుల వినియోగదారుల సంఘం సంయుక్తం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం దాశరథి థియేటర్ కార్యదర్శి ఎస్.వినయ్‌కుమార్ మాట్లాడారు. చిత్రపరిశ్రమ మూడెంచల వ్యవస్థలో ఉందని అది పూర్తిగా నియంతృత్వమని ఆయన ఆరోపించారు. ఫిలిండెవలప్‌మెంట్ కార్పొరేషన్ కళాకారులకు, సాంకేతిక నిపుణులకు 24 రకాల క్రాఫ్ట్‌లో శిక్షణ ఇవ్వాలన్నారు. ఫిలిం ప్రొడెక్షన్ మేనేజ్‌మెంట్ కోర్సును ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయా సంఘాల ప్రతినిధులు మురళీధర్ దేశ్‌పాండే, నంద మురళీధర్, మేకల నర్సింహారెడ్డి, చింతల సత్యనారాయణ, సీఎల్ నరసింహారావు, మదన్ లింగాల, సీమ శ్రీనివాస్‌రావు, సుధాకర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ముందుగా గుర్తింపు కార్డులు అందజేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నేతలు సుల్తాన్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చిక్కడపల్లిలోని జేఏసీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం జరిగిన అత్యవసర సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ ఈ ఏడాది మార్చిలో ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, కళాకారుల సమస్యలు పరిష్కరించి తగిన నిధులు కేటాయించాలన్నారు. రూ.30 వేల పెన్షన్, నాలుగు గదులున్న ఇళ్లు, 250 గజాల స్థలం, స్మృతి వనం, ఆరోగ్యబీమా, ప్రమాదబీమా, గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రధానకార్యదర్శి తుమ్మల ప్రఫుల్‌రామ్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బత్తుల సోమన్న, చంద్రుడు, పి.యాదగిరి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

చిక్కడపల్లి: గాయనీగాయకులను అభినందించాలని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్ అన్నారు. గోల్డెన్ స్టార్ యూత్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంస్థ వార్షికోత్సవం సందర్భంగా శనివారం త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి జరిగింది. ఈ సందర్భంగా గాయనీగాయకులు మాలతీనాయుడు, వెంకట్, నాగశ్రీ, సయ్యద్ బాజీ తదితరులు పాత, కొత్త సినిమాలలోని హిట్ గీతాలను మధురంగా ఆలపించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘసేవకుడు అరికపూడి రఘును నరేందర్‌గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం : ఏఎంఓహెచ్

ముషీరాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జీహెచ్‌ఎంసీ సర్కిల్ 15 ఎఎంఓహెచ్ డాక్టర్ ప్రవీణ సూచించారు. శనివారం నిర్మాణ్, ఎస్ఆర్‌డి, పస్ట్ సోర్స్ ఆధ్వర్యంలో బోలక్‌పూర్ డివిజన్ బడీ మసీదు వద్ద ఉచిత మెగా హెల్త్ శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ప్రవీణ వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మోయిన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మున్వర్ చాంద్, ముషీరాబాద్ డిఐ నదీం హుస్సేన్, బడీమసీదు ముత్తవలీ నజీర్ అలీ, ఎస్ఆర్‌డి సంస్థ కో ఆర్డి నేటర్ ఇందిరాబారతి, నిర్మాణ్ సంస్థ ప్రతినిధి డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీఎన్‌టీడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్ఎల్.పద్మ, ఎం.సుధాకర్

రాంనగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్(కేజీబీవీఎన్‌టీడబ్ల్యూఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.ఎల్.పద్మ, ఎం.సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స అసోసియేషన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం శనివారం విద్యానగర్‌లోని మార్క్స్‌భవన్‌లో జరిగింది. కేజీబీవీ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా పి.అరుణ్‌కుమార్, ఈశ్వరి, మౌనిక, శశికళ, పుష్పలత, సహాయ కార్యదర్శులుగా అరుణ, వీరమణి, ప్రేమలత, షాహిదా, బుజ్జమ్మ, కోశాధికారిగా లక్ష్మిలు ఎన్నియ్యారు. అన్ని జిల్లాలను ప్రాతినిధ్యం చేస్తూ రాష్ట్ర కమిటీ సభ్యులుగా సునీత, అశోక్, అనసూర్య, సైదమ్మ, మధుర, కాంతమ్మ, రమేష్, శారద, వినోద, రేణుక, భద్రమ్మ, రాజేశ్వరి, రమాదేవి, రమ, అలివేలు, చంద్రకళ, ఎల్లమ్మ, అచ్చాలి, జమున, ఐదుగురు కో-ఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్‌టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



టీడీపీ నగర కార్యాలయంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జి అరవింద్‌కుమార్‌గౌడ్ , పి సాయిబాబా, నల్లెల కిశోర్ తదితరులు

కవాడిగూడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో టీడీపీని స్థాపించిన తొమ్మిదినెలల్లోనే అధికారంలోకి తెచ్చి, తెలుగుప్రజల గౌరవాన్ని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్‌టీఆర్ అని టీడీపీ పొలిట్‌బ్యూరోసభ్యుడు, గ్రేటర్‌హైదరాబాద్ పార్టీ ఇన్‌చార్జి అరవింద్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మొదట నెక్లెస్‌రోడ్‌లోని ఎన్‌టీఆర్ ఘాట్‌లో ఆయన సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం దోమలగూడలోని టీడీపీ నగర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్‌టీఆర్ విగ్రహానికి అరవింద్‌కుమార్‌గౌడ్, టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు పి.సాయిబాబా, ప్రధానకార్యదర్శి నల్లెల కిశోర్, మాజీ కార్పొరేటర్ బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు పెద్దోజు రవీంద్రాచారి, ఎస్.ప్రకాష్, కట్ట రాములు, వెంకటేష్ చౌదరి నివాళులర్పించారు.



ఎన్‌టీఆర్ సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ విజయ్‌కుమార్‌గౌడ్

వీణాదేవి తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీతకు పెద్దపీట వేసిన ఎన్‌టీఆర్...

కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలుసుకొని కల్లుగీతను మినాహాయించి సంపూర్ణ మద్యనిషేధాన్ని అమలుచేసిన మహనీయుడు ఎన్‌టీఆర్ అని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలకట్టే విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని నెక్లెస్‌రోడ్‌లోని ఎన్‌టీఆర్ ఘాట్‌లో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్‌టీఆర్‌ను గౌడ జాతి మరువదన్నారు.

చరిత్రపురుషుడు ఎన్టీఆర్

చిక్కడపల్లి: చరిత్రపురుషుడు నందమూరి తారకరామారావు అని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా సెక్రటరీ జనరల్, ఎన్టీఆర్ వీరాభిమాని బంటారం యాదగిరిగౌడ్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం నెక్లెస్‌రోడ్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద యాదగిరిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత శంకర్‌గౌడ్ తదితరులు నివాళులర్పించారు.

చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో

చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ టీడీపీ నగర నాయకులు బాల్‌రాజ్‌గౌడ్ ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఎన్‌టీఆర్ ఆశయ సాధనలో టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని అన్నారు. ఆయన అడుగుజాడల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రమోహన్, పి.ఉదయ్, జి.శంకర్, శివకృష్ణ, సాయి, అన్నపూర్ణ,



చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ పలుసబాల్‌రాజ్‌గౌడ్ తదితరులు



ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి

టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం నెక్లెస్‌రోడ్‌లోని ఘాట్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కె.కిరణ్‌కుమార్ నివాళులర్పించారు. అనంతరం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఆయన కలిశారు. - నల్లకుంట



మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం అంబర్‌పేటలోని పటేల్‌నగర్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఓ.వెంకటేష్‌చౌదరి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పరుశురాం, నరసింహగౌడ్, సాయికుమార్ పాల్గొన్నారు. - అంబర్‌పేట

మహనీయుడు ఎన్టీఆర్

చిక్కడపల్లి: తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ నిలిచి ఉంటారని టీడీపీ గాంధీనగర్ డివిజన్ ఇన్‌చార్జి భవానీ శ్రీనివాస్ అన్నారు. అశోక్‌నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నేతలు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ భవానీ శ్రీనివాస్, సురేష్‌బాబు, నరసింహగౌడ్, సుధాకర్ నివాళులర్పించారు.

'పద్మశాలీ' క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి):పద్మశాలీ ప్రజా సంఘం ముద్రించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను శనివారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, తెలంగాణ పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. అశోక్‌నగర్ చౌరస్తాలోని మాజీమంత్రి ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముఠా గోపాల్, రాజ్‌కుమార్ మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత ముఠా జైసింహ, కాంగ్రెస్‌నేత జి.చంద్రకళ, పద్మశాలీ సంఘం రాష్ట్ర నేత అర్నపల్లి సుజాత, పద్మశాలీ ప్రజాసంఘం అధ్యక్షులు తలకొక్కుల సంజీవ్‌కుమార్, బింగి నవీన్‌కుమార్, పున్న సత్యనారాయణ, ఎయిర్‌టెల్ రాజు, బల్లాప్రశాంత్, అమర్‌కుమార్, బొట్టు శ్రీనివాస్, సీత, కిట్టు, దుర్గాప్రసాద్, ప్రభాకర్, రాజు, జైరాజ్, వంశీ, టీఆర్ఎస్ నేత ముడారపు రాకేష్‌కుమార్ తదితరులుపాల్గొన్నారు.



పద్మశాలీ ప్రజాసంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్‌కుమార్, జైసింహ

త్యాగరాజ స్వామి సంకీర్తనలకు విశిష్టత

నల్లకుంట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంగీత ప్రపంచంలో త్యాగరాజ స్వామి సంకీర్తనలకు ఎంతో విశిష్టత ఉందని ప్రముఖ టీవీ దర్శక, నిర్మాత శోభాశంకర్ అన్నారు. శనివారం సాయంత్రం బాగ్‌అంబర్‌పేటలోని షిరిడీ సాయిబాబా ఆలయ ధ్యాన మందిరంలో త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం, సరస్వతీ సంగీత విద్యాలయం వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శోభాశంకర్, ప్రముఖ వీణా విద్వాంసులు మల్లాది శాంతామూర్తితో కలిసి వేడుకలను ప్రారంభించారు. ప్రముఖ సంగీత విద్వాంసులు పోపూరి శ్రీనివాసశర్మ స్వీయ పర్యవేక్షణలో యశస్విని, వాసుకీదేవి, అరుణశ్రీ, విజయ్‌కృష్ణ పంచరత్న కీర్తనలను ఆలపించారు. వయోలిన్‌పై అచ్యుత కుమారి, మృదంగంపై దుర్గకుమార్ వాద్యసహకారం అందించారు.

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం



ఆనందరాజ్యలక్ష్మిని సన్మానిస్తున్న శ్రీనివాస్, తదితరులు

చిక్కడపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సుప్రసిద్ధ వాగ్గేయకారులు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో త్యాగరాజస్వామి రచించిన పంచరత్నకీర్తనల గోష్టిగానం, వీణా విద్వాంసురాలు ఆనందరాజ్యలక్ష్మి వీణాగోష్టి కార్యక్రమాలు జరిగాయి. జీఎస్‌టీ విశ్రాంత అధికారి ఎం.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆనందరాజ్యలక్ష్మిని సత్కరించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంచార్‌లేఖా భవన్ ప్రారంభం

చిక్కడపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అశోక్‌నగర్‌లోని టెలికమ్యూనికేషన్స్ చిక్కడపల్లి కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పునరుద్ధరించబడిన సంచార్‌లేఖా భవన్‌ను టెలికం మెంబర్ ఫైనాన్స్ మనీష్‌సిన్హా, కంట్రోలర్ జనరల్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ షాబాజ్‌అలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ కంట్రోలర్ ఎం.అనిత, స్పెషల్ డైరెక్టర్ ప్రశాంత్ పాటిల్, సీపీఎంజీ విద్యాసాగర్‌రెడ్డి, రత్నకుమార్ పాల్గొన్నారు.

ఆదిపురుషుడు ఆదిధర్మ గ్రంథం పోస్టర్ ఆవిష్కరణ

కవాడిగూడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆదిపురుష సమాజం ప్రచార ప్రధాన ధర్మకర్త, ప్రొఫెసర్ ఏకు తిరుపతి రచించిన ఆదిపురుషుడు- ఆదిధర్మ గ్రంథం పోస్టర్ ఆవిష్కరణ శనివారం బాగ్‌లింగంపల్లి సుందయ్యవిజ్ఞాన కేంద్రం షోయబ్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఏకు తిరువతి, ప్రొ.వినోద్‌కుమార్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజుమాదిగ, మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు కనకరాజు మాదిగ, సుబద్ర, సంగీతం రాజలింగం, కృపాకర్, ముత్యాలరావు, దండు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మెట్రో బ్రిడ్జి కింద కాలిబాట ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్ నుంచి గోల్కొండచౌరస్తాకు వెళ్లే దారిలో మెట్రోరైల్ బ్రిడ్జి కింద కాలిబాటలు ఏర్పాటు చేయాలని తెలంగాణ జనసమితి గాంధీనగర్ కన్వీనర్ గుండెల్లి రవీందర్‌యాదవ్ అధికారులకు విజ్ఞప్తిచేశారు. ఆర్టీసీ బస్‌స్టాప్‌కు వెళ్లాలన్నా, పెట్రోల్‌బంక్‌కు వెళ్లాలన్నా అటు ఆర్టీసీక్రాస్‌రోడ్ లేదా ఇటు గోల్కొండ చౌరస్తా వరకు పాదచారులు నడుచుకుంటూ వెళ్లి రావాల్సి వస్తోందన్నారు. ఇక్కడనే కాలిబాటలు లేవన్నారు.

కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన ఉండాలి

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఉపాధ్యాయ



ముగింపు శిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తున్న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది హెచ్‌సీ.ఉపాధ్యాయ

బర్కత్‌పుర, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కొత్త క్రిమినల్ చట్టాలపై యువ న్యాయవాదులు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది హెచ్‌సీ.ఉపాధ్యాయ అన్నారు. శనివారం దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధా నాగేందర్ ఆధ్వర్యంలో కొత్త క్రిమినల్ చట్టాలపై ఈనెల 13 నుంచి నిర్వహిస్తున్న అవగాహన శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఉపాధ్యాయ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సన్హిత (బీఎన్ఎస్), భారతీయ న్యాయ సురక్ష సన్హిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్షా అధీనీయం (బీఎస్ఏ) తదితర క్రిమినల్ చట్టాలను నూతనంగా తీసుకువచ్చిందన్నారు. వీటిపై పట్టు సాధిస్తేనే యువ న్యాయవాదులు కోర్టుల్లో క్రిమినల్ కేసులు వాదించగలుగుతారని అన్నారు. కొత్త క్రిమినల్ చట్టాలతో పాటు భారత రాజ్యాంగాన్ని కూడా అధ్యయనం చేయాలన్నారు. న్యాయవాద సంఘాలు ఈ చట్టాలపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీబీఐ కోర్టు న్యాయవాది కాశీం సాహేబ్, సీనియర్ న్యాయవాదులు కిషోర్, ఉదయ్‌రెడ్డి, ఆంజనేయులు, శేఖర్, వినాయకరావు, సతీష్, ప్రవల్లిక, అనిత, రాంచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర కీలకం

- పూర్వ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి



మాట్లాడుతున్న పూర్వ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి

నల్లకుంట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత సమాజంలో ఫిజియోథెరపిస్టులు అందిస్తున్న సేవలు ఇతర వైద్యులతో సమానం అని పాట్నా హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం విద్యానగర్‌లోని దుర్గాబాయి దేశ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ స్నాతకోత్సవం దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్యరంగంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర కీలకం అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి ఎదిగామనే విషయం బీపీటీ, ఎంపీటీ విద్యార్థులు గుర్తించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాచలర్ ఆఫ్ ఫిజియోదరపి (బీపీటీ), మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపి(ఎంపీటీ)లో ఉత్తీర్ణులైన 56 మంది విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్‌ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాబాయి దేశ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి అధ్యక్షులు ఉషా కండా, చైర్మన్, ఉమ్మడి ఏపీ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవీఆర్.కృష్ణారావు, కార్యదర్శి కె.లక్ష్మి సుందరి, ప్రిన్సిపాల్ వై.ఎస్.ఎన్.మూర్తి, ప్రొఫెసర్ జి.ఛాయానందిని తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు అందించాలి

బర్కత్‌పుర, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు ప్రభుత్వం అందించాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి కోరారు. శనివారం డివిజన్‌లోని మనియార్‌పట్టి, చప్పల్‌బజార్, కుత్బీగూడ, వీరన్నగుట్ట తదితర ప్రాంతాల్లో కొత్త రేషన్‌కార్డుల కోసం నిర్వహించిన సర్వే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. చాలా మందికి రేషన్‌కార్డులు లేవని, దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీవీల్ సప్లై అధికారులు అర్హులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు రోహిత్, మధు, విష్ణు, ప్రమోద, అశోక్, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు భీమ్‌రాజ్, ఆర్.సంతోష్, వాసు, ఓంప్రకాష్, రవియాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్‌పై చర్చించాలి

కవాడిగూడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌పై భారత పార్లమెంటులో చర్చ జరపకుండా రాష్ట్రాల్లో వర్గీకరణ చేయకూడదని మాలమహానాడు జాతీయఅధ్యక్షుడు, ప్రొఫెసర్ డాక్టర్ వీఎల్.రాజు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ డాక్టర్ వీఎల్.రాజు, ఆలిండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం చైర్మన్, సుప్రీంకోర్టు న్యాయవాది, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్రశాఖ అధ్యక్షులు వసంతరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.అశోక్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.రాజలింగం నేతకాని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రవీందర్‌నాయక్, రమేష్, విశ్వనాథం, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు జేఎన్.రావు, నాయకులు సుబ్బారావు తదతరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సేన జాతీయ అధ్యక్షుడిగా శ్రీధర్‌రావు

నల్లకుంట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నేషనల్ అంబేడ్కర్ సేన జాతీయ అధ్యక్షుడుగా మన్నె శ్రీధర్‌రావు నియమితులయ్యారు. శనివారం అంబేడ్కర్ సేన కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో గతంలో జాతీయ అధ్యక్షుడుగా కొనసాగిన మల్లు శివరాములు ఆ పదవికి రాజీనామా చేసి మన్నె శ్రీధర్‌రావు పేరును ప్రతిపాదించారు. కార్యక్రమంలో తాలుకా రాజేష్, మధు, గోకుల కల్యాణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

కవాడిగూడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతుండగా జీహెచ్‌ఎంసీ టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం జరిగింది. సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బండమైసమ్మనగర్‌లో నివాసం ఉండే డి.ముత్తయ్య(55) కూలిపనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శనివారం ఉదయం బండమైసమ్మనగర్ చౌరస్తాలో రోడ్డు దాటుతున్న అతన్ని లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి ఇందిరాపార్కు వైపు వెళుతున్న జీహెచ్‌ఎంసీ టిప్పర్(టీజీ08టీ 6791)ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దోమలగూడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దోమలగూడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి...

బర్కత్‌పుర: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు కాచిగూడ రైల్వే పీఎస్ హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపారు. ఉప్పుగూడ-యాకత్‌పుర రైల్వేస్టేషన్ల మధ్య 40 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి శనివారం పట్టాలుదాటుతుండగా రైలు ఢీకొట్టింది. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

కవాడిగూడ: గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహాన్ని గాంధీనగర్ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ ఆసుపత్రి ఎదురుగా మెట్రో పిల్లర్‌నెంబర్ 1028 వద్ద శనివారం ఓ గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం పడి ఉందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో వృద్ధుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకోని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించిచారు.

26 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బర్కత్‌పుర: 26 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కాచిగూడ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... టక్కీజైల్ సమీపంలోని ఫాతిమానగర్‌లో నివాసం ఉంటున్న అసద్(24) రేషన్‌కార్డు ఉన్నవారి వద్ద బియ్యాన్ని కొనుగోలు చేసి ఇంట్లో నిలువ ఉంచాడు. విశ్వసనీయ సమాచారం మేరకు కాచిగూడ పోలీసులు ఆ ఇంటిపై దాడిచేసి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అసద్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలులో ప్రయాణికురాలి బంగారు చైన్ చోరీ

బర్కత్‌పుర: రైల్వే ప్రయాణికురాలి బంగారు నల్ల పూసల తాడును దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన మంగమ్మ ఔరంగబాద్‌లో ఆజంత రైల్వే ఎక్స్‌ప్రెస్ ఎక్కి కాచిగూడకు వస్తుంది. బాసర రైల్వే స్టేషన్ వద్ద మెడలోని బంగారు నల్లపూసల గొలుసు కనిపించలేదు. దీంతో ఆమె శనివారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. రెండు తులాల ఉందని తెలిపింది. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.